ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -158 పేజీలు - 08 వెల - 04/- శనివారం 29 మార్చి 2025

## వచ్చే ఖరీఫ్ నాటికి ధాన్యం కొనుగోళ్లు

- మంత్రి నాదెండ్ల మనోహర్
- సివిల్ సప్లయిస్ లిమిటెడ్ బోర్డు సమావేశం
- మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం
- ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలపై మంత్రి సమీక్ష



విజయవాడమార్చి 28, ఆంధ్ర ప్రగతి :
విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. మిగతాది 2లో...

## ఆర్థిక సంస్కరణలు భారత్‌ను నిలబెట్టాయి

### మద్రాస్ ఐఐటి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

- యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందన్న చంద్రబాబు
- కమ్యూనికేషన్ రంగంలో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్య
- అందరం కృషి చేస్తే ఇండియా నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందన్న బాబు

చెన్నై,మార్చి 28, ఆంధ్ర ప్రగతి : - కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుందని చెప్పారు. యావత్ ప్రపంచం ఇప్పుడు భారత్ వైపే చూస్తోందని అన్నారు. మద్రాస్ ఐఐటీలో నిర్వహించిన 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025' కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉందని చంద్రబాబు కితాబునిచ్చారు. ఎన్నో రకాల ఆన్ లైన్ కోర్సులు కూడా అందిస్తోందని చెప్పారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ లలో 80 శాతం సక్సెస్ అవుతున్నాయని తెలిపారు. స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాన్ని అందుకుందని చెప్పారు. మిగతా 2లో



## ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'

- ఇక ఉల్లాసంగా, ఉత్సాహంగా విద్య...
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు
- 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు వర్తింపు
- విద్యార్థులపై విద్య భారం తగ్గించడమే లక్ష్యం
- నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు



2లో

## పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వడం కుదరదు

: స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరిన టీజీ ప్రభుత్వం

కృష్ణా నది జలాలపై ఏపీ, తెలంగాణ మధ్య వివాదం

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను వెనక్కి పంపించామన్న కేంద్ర జల్ శక్తి శాఖ



## ఏపీలో 47 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం

- 47 ఏఎంసీ చైర్మన్ పదవుల్లో 2 బీజేపీ, 8 జనసేన, 37 టీడీపీ నేతలకు
- త్వరలోనే మిగతా మార్కెట్ కమిటీల చైర్మన్ల ప్రకటన

విజయవాడమార్చి 28, ఆంధ్ర ప్రగతి :
ఏపీలో 47 మార్కెట్ కమిటీల(ఏఎంసీ)కు చైర్మన్లను కూటమి ప్రభుత్వం నియమించింది. మొత్తం సభ్యులతో కలిసి 705 నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. తాజాగా ప్రకటించిన 47 ఏఎంసీ చైర్మన్ పదవుల్లో 37 టీడీపీ, 8 జనసేన, 2 బీజేపీ నేతలకు దక్కాయి. త్వరలోనే మిగతా మార్కెట్ కమిటీల చైర్మన్లను ప్రకటించనున్నారు. కాగా, అభ్యర్థుల ఎంపిక కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం గమనార్హం.



## కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులు వీరోచితంగా గెలిచారన్న జగన్
- ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకంజ వేయలేదని కితాబు
- ఈ విజయాలతో పార్టీకి మరింత ఉత్తేజం వచ్చిందని వెల్లడి

విజయవాడమార్చి 28, ఆంధ్ర ప్రగతి :
రాష్ట్రంలో వివిధ చోట్ల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులు వీరోచితంగా పోరాడి గెలిచారంటూ వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేశారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా, చంద్రబాబు అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా... కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని, జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా వైసీపీ కార్యకర్తలు వెనుకంజ వేయలేదని కొనియాడారు.
మిగతాది 2లో...



## మయన్మార్, థాయ్‌లాండ్‌లో భూవిలయం



మిగతా 2లో

### మయన్మార్ లో 182కి పెరిగిన మృతుల సంఖ్య

### భారత్‌లోనూ పలుచోట్ల భూ ప్రకంపనలు

మేఘాలయాలో రిక్టర్ స్కేల్‌పై 4.4 గా నమోదు

ఢిల్లీ, కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అసాం, పాట్నాలోనూ ఎఫెక్ట్

మయన్మార్, థాయ్‌లాండ్ దేశాల్లో శుక్రవారం భారీ భూకంపాలు సంభవించించాయి. నిమిషాల వ్యవధిలో రెండు సార్లు వచ్చిన భూకంపానికి ఆ దేశాలు చిగురుటాకులా వణికిపోయాయి. ముందుగా మయన్మార్‌లో తొలి భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.7గా నమోదైంది. ఆ తర్వాత రెండో భూకంప తీవ్రత 6.4గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్‌లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు ఎత్తైన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది

- మయన్మార్ లో 7.7 తీవ్రతతో భూకంపం
- మయన్మార్ లో ఒక్కరోజే మూడు వరుస భూకంపాలు
- మయన్మార్, థాయ్‌లాండ్‌లో మృత్యుఘోష
- భారీ భూకంపంతో శిథిలమైన బ్యాంకాక్
- కండ్లముందే కుప్పకూలిన వేలాది భవనాలు
- క్షణాల వ్యవధిలో రెండుసార్లు కంపనాలు
- శిథిలాలుగా మారిన పలు పట్టణాలు.. గ్రామాలు
- మయన్మార్‌లో 7.7, థాయ్‌లో7.4 నమోదు
- ప్రాణ భయంతో పరుగులుతీసిన జనం
- శిథిలాల చిక్కుకుపోయిన వేలాది మంది
- ఆర్తనాథాలు, మృతదేహాలతో బీతావహంగా సిటీ
- మృతుల సంఖ్య వేలల్లో ఉంటుందని ఆందోళనలు
- థాయ్‌లాండ్‌లో కూలిన ప్రసిద్ధ బౌద్ధారామాలు
- మాండేలాలో కూలిపోయిన చారిత్రాత్మక వంతెన
- విమాన, మెట్రో, రైలు, బస్సు సర్వీసులన్నీ నిలిపివేత
- థాయ్?లాండ్‌లో అత్యవసర పరిస్థితి విధింపు
- సహాయక కార్యక్రమాల్లోకి దిగిన ఆర్మీ సిబ్బంది

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 29 మార్చి 2025



# నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా

# గుంటుపల్లి హరిబాబు..!

- ప్రజాసేవకు అంకితమైన గుంటు పల్లి కుటుంభం.
- టీడీపీ ఆవిర్భావం నుంచి టీడీపీ విజయానికి కృషి చేస్తున్న కుటుంబం.
- తండ్రి కోరిక నెరవేర్చిన హరిబాబు.
- టీడీపీలో కష్టానికి ప్రతిఫలం లభిస్తుంది.
- మంత్రి ఫరూక్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.
- మంత్రి నారాలోకేశ్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపిన హరిబాబు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 28:**
నంద్యాల నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించేందుకు కృషి చేస్తానంటున్న గుంటుపల్లి హరిబాబు. సౌమ్యుడు, స్నేహశీలి, మృదు స్వభావి, మంచి మనిషి, స్నేహానికి గౌరవాన్ని ఇచ్చేవాడు తెలుగుదేశం పార్టీలో నిజాయితీగా పని చేస్తూ అందరి మన్ననలు అందుకున్న వాడు తన స్నేహితులకు అత్యంత ఆత్మీయుడు సోదరుడు గుంటుపల్లి హరిబాబు భవిష్యత్తులో ఇంకా మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని పలువురు కోరుకుంటున్నారు. రైతుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ పార్టీ కార్యక్రమాలలో ఉత్తమ పనితీరును కనబరుస్తాను అంటున్నాడు. అదేవిధంగా రైతులతో సమావేశం నిర్వహిస్తూ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ఆశీర్వాదాలతో చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేసే విధంగా సేవలు అందిస్తూ తరచుగా మార్కెట్ యార్డ్ అధికారులతో సమావేశపరిచి మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని రైతులకు అన్ని విధాలుగా నిజాయితీతో చిత్తశుద్ధితో సేవలు అందిస్తానని అదేవిధంగా వ్యవసాయ ప్రాసెసింగ్ మరియు వ్యవసాయ ఎగుమతులను ప్రోత్సహించడం సమర్ధవంతమైన మార్కెటింగ్ వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తూ మార్కెట్ ప్రాంతాలలో జరిగే ధరల వ్యవస్థ మరియు లావాదేవీలలో పూర్తి పారదర్శకతను నిర్ధారించడం రైతులకు మార్కెట్ ఆధారిత విస్తరణ సేవలను అందించే విధంగా రైతులు విక్రయించే వ్యవసాయ ఉత్పత్తులను ఎప్పటికప్పుడు చెల్లింపు జరిగేలా చూసుకోవడం వ్యవసాయ ఉత్పత్తులను విలువ అదనపు కార్యకలాపాలతో సహా వ్యవసాయ ప్రాసెసింగ్ ను ప్రోత్సహించడం నాణ్యత పరీక్ష మరియు కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం శక్తివంతంగా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకుల విజయానికి కృషి చేస్తున్న కుటుంబం.గుంటుపల్లి హరిబాబు తండ్రి గారైన గుంటుపల్లివెంకటేశ్వర్లు గారు కర్నూలు జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి పనిచేశారు. అదేవిధంగా1994 వ సంవత్సరం నుండి చాబోలు సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.

1995 వ సంవత్సరం నుండి రైతు నగరం ఎంపీ.టీ.సీ మెంబర్ గా, మండల విప్ గా, కర్నూలు జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడిగా ఆయన మెరుగైన సేవలు అందించడం జరిగింది. 2006 వ సంవత్సరం నుండి రైతు నగరం గ్రామ సర్పంచ్ గా నంద్యాల మండల సర్పంచుల సంఘం అద్యక్షుడిగా, మరియు కర్నూలు జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులుగా ఆయన సేవలందించారు. 1980 వ సంవత్సరం నుండి నుండి 1987 వ సంవత్సరము వరకు నంద్యాల మండల సమితి కో ఆప్షన్ మెంబర్ గా వీరి తల్లి గారైన శ్రీమతి గుంటుపల్లి కోటేశ్వరమ్మ పని చేశారు. తదనంతరం వారసత్వాన్ని కొనసాగిస్తూ గుంటుపల్లి హరిబాబు 2020 వ సంవత్సరము నుండి తెలుగుదేశం పార్టీ రైతు విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించారు. 2023 నుండి తెలుగు దేశం పార్టీ రైతు విబాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని రైతుల సమస్యల కోసం అహర్నిశలు పనిచేశారు.గౌరవ నారా చంద్ర బాబు నాయుడు 2023-2024 సంవత్సరం ఎన్నిల ప్రచారంలో భాగంగా పలు నియోజకవర్గాల్లో పరిశీలకులుగా వెళ్లి పని చేయడం జరిగింది. ప్రస్తుతం గుంటుపల్లి హరిబాబు మార్కాపురం నియోజకవర్గ పరిశీలకుడిగా పనిచేయుచున్నారు. నిరంతరం పార్టీ కోసం సేవలందించిన గుంటుపల్లి హరి బాబుకు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పదవి లభించడంతో పలువురు బంధువులు,ఆత్మీయులు స్నేహితులు, పార్టీ కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటే పదవులు వస్తాయి అనేందుకు ఉదాహరణ గుంటుపల్లి కుటుంబం.ఆ కుటుంబం లోని అందరూ ప్రజాసేవకు అంకితం అయ్యారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భయం నుంచి ఆ కుటుంబం టీడీపీ విజయానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.వివాదాలకు దూరంగా ఉంటూ,అందరితో కలుపుగోలు తనంతో ఉంటూ ప్రజలకు,రైతులకు,కార్యకర్తలకు తోచిన సహాయం చేస్తూ అందరితో సెహబాష్ అనిపించుకున్నారు.తెలుగుదేశం పార్టీలో 40 ఏళ్లుగా ఉంటూ ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా ఆదరక,బెదరక పార్టీని నమ్ముకున్నారు.ఒకరు కాదు ముగ్గురు ఆ ఇంత పేరిణి నమ్ముకోవడంతో పదవులు దరిచేరాయి.పదవులు వచ్చినా రాకపోయినా పార్టీ విజయానికి కృషిచేస్తూ,ప్రజా సేవకు అంకితం కావడం,అంకిత భావాన్ని దృష్టిలో పెట్టుకొని నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి నీ గుంటుపల్లి హరిబాబు కు వరించింది.2024 ఎన్నికల్లో ఎం.ఏం.డి.ఫరూక్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.తండ్రి వెంకటేశ్వర్లు కోరికను హరి బాబు తీర్చారు.వివరాల్లోకి వెళితే సినీనటుడు నందమూరి తారక రామారావు పేద ప్రజల సమస్యలు చూసి చలించి తెలుగుదేశం పార్టీని స్థాపించారు.ఎన్నికల్లో భారీ విజయం సాధించారు.ఎన్టీఆర్ పాలనలో ప్రజలకోసం పాటు పడడంతో ఎందరో వివిధ పార్టీలకు చెందిన వీరాభిమానులు టీడీపీ లో చేరారు.చిన్న తనం నుంచి ప్రజా సేవ చేస్తున్న గుంటుపల్లి వెంకటేశ్వర్లు టీడీపీ లో చేరారు.నాటి నుంచి పార్టీ విజయానికి తన వంతు సహకారం అందించారు.గతంలో కర్నూల్ జిల్లాలో చురుకుగా పనిచేయడంతో జిల్లా కార్యదర్శిగా పనిచేశారు.పార్టీ కోసం కష్టపడడంతో నంద్యాల మండలం చాబోలు సహకార సంఘం ఉపా దక్ష్యులుగా 1994 లో పనిచేశారు.అక్కడినుంచి 1995 లో రైతు నగర్ ఎంపీటీసీ మెంబర్ గా,మండల విప్,కర్నూల్ జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులుగా మంచి గుర్తింపు తెచ్చుకొని ప్రజా సమస్యలను పరిస్కరించడంతో అందరి దృష్టిలో పడ్డారు.2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో ఆయనను కాంగ్రెస్ పార్టీలో చేరాలని సాదరంగా ఆహ్వానించినా టీడీపీ తప్ప ఏ పార్టీలో చేరను అని ఖరా ఖండిగా చెప్పారు.2006 లో రైతునగర్ గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు.అనంతరం నంద్యాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా,కర్నూల్ జిల్లా సర్పంచుల సంఘం ఉపాదక్ష్యులుగా పనిచేశారు.గుంటుపల్లి వెంకటేశ్వర్లు సతీమణి కోటేశ్వరమ్మ 1980 నుంచి 1987 వరకు నంద్యాల మండల సమితి కో అప్షన్ మెంబర్ గా పని చేశారు.హరిబాబు ఊహ తెలిసినప్పటి నుంచి తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ,పార్టీకి ,ప్రజలకు సేవలు చేయడం ఆయన మనసులో అప్పటినుంచి టీడీపీ వీరాభిమాని అయ్యారు.తల్లిదండ్రులకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ఉంటూ అందరితో కలుపుకొని పోయి వివాదాలకు దూరంగా ఉండేవారు.పదవులు వచ్చినా రాకపోయినా టీడీపీ నాయకుల విజయానికి కృషి చేసేవారు.గుంటుపల్లి హరిబాబు కు 2020 లో తెలుగుదేశం పార్టీ రైతు విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా పదవి లభించింది.రైతు కుటుంబంలో పుట్టడంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పార్టీ పెద్దల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్యలు వివరించారు.రైతుసమస్యలపై అవగాహన ఉండటాన్ని పార్టీ మరో సారి గుర్తించి 2023 లో తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర ఉపాదక్ష పదవి ఇచ్చారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో చంద్రబాబు నాయుడు 2023-2024 సంవత్సరం ఎన్నికల్లో భాగంగా పలు నియోజకవర్గాల్లో పరిశీలకులుగా నియమించారు. పార్టీ అధ్యక్షుడు నిర్ణయం మేరకు కొత్త ప్రదేశాలు అయినప్పటికీ గ్రౌండ్ లెవల్లో రిపోర్ట్ ను అధిష్టానంకు పంపించడం శాయశక్తులా సఫలీకృతులు అయ్యారు.టీడీపీ శ్రేణులు పడిన కష్టానికి కూటమి ప్రభుత్వం విజయం సాధించింది.పార్టీకి కృషి చేసిన వారికి సముచిత స్థానాలు కల్పించడంలో కొంత జాప్యం జరిగినా టీడీపీ నీ నమ్ముకున్న గుంటుపల్లి హరిబాబు కు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా అధిష్టానం ప్రకటించింది.గత ఎన్నికల్లో నంద్యాల టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.ఎం.డి.ఫరూక్ విజయంలో హరిబాబు ఒకరు.ప్రస్తుతం మార్కాపురం నియోజకవర్గం పరిశీలకుడిగా ఉన్నారు.నంద్యాల జిల్లాల్లో ఇతర పార్టీల్లో చేరకుండా తెలుగుదేశం పార్టీని నమ్ముకుని పదవులు పొందిన వారిలో ప్రథమ స్థానంలో ఎం.ఎం.డి.ఫరూక్ కుటుంభం తర్వాత గుంటుపల్లి కుటుంబం రెండవస్థానంలో ఉండటం విశేషం.ఎన్నికల ముందు నాలుగు నెలలు పార్టీ ఆదేశాల మేరకు పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఎండను లెక్కచేయకుండా ఉదయం నుంచి రాత్రి వరకు పలువురిని కలుస్తూ ఖర్చుకు వెనకాడకుండా ఫరూక్ విజయానికి కృషిచేశారు.వివాదాలకు దూరంగా ఉండడం అందరి నీ కలుపుకుంటూ చేదోడు,వాదోడుగా ఉండేవారు.నిరంతరం పార్టీకోసం సేవలందించిన గుంటుపల్లి హరిబాబు కు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి లభించింది.ఈ సందర్భంగా కె.ఎస్.కె.న్యూస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నీ నమ్ముకున్న వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.మంత్రులు ఎన్.ఎం.డి.ఫరూక్,నారా లోకేష్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,ప్రజలకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.రైతునగర్ లో సంబరాలు మొదలయ్యాయి.కార్యకర్తలు టపాసులు పేల్చి,మిఠాయిలు పంచిపెట్టారు.







ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి







## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, మార్చి 28, ఆంధ్ర ప్రగతి :-**
జిల్లాలో విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉగాది ఉత్సవ వేడుకలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శ్రీ విష్ణు చరణ్, డిఆర్ ఓ రాము నాయక్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తెలుగువారి ప్రతిష్టాత్మక పండుగ అయిన విశ్వావసు నామ ఉగాది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ రోజు పంచాంగ శ్రవణము, కవి సమ్మేళనము, పురస్కారాల ప్రధానము, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఆడిటోరియంను తీర్చిదిద్దడంతోపాటు, మామిడి తోరణాలు అరటి బోదెలు, రంగవల్లులు తదితర అలంకారాలను చేపట్టాలన్నారు. పంచాంగ శ్రవణానికి సంబంధించి మంచి కంఠ స్వరం గల పురోహితులను గుర్తించడంతోపాటు పూజకు అవసరమైన వస్తు సామాగ్రిని సమకూర్చుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మోహన్ ను ఆదేశించారు. తెలుగుదనం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓ జనార్దన్ రెడ్డిని ఆదేశించారు. కవి సమ్మేళనం, అష్టావధానం ఆకట్టుకునేలా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు, క్రీడలు, వైద్య, విద్య ఇతర సాంస్కృతిక రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పురస్కార గ్రహీతలను గుర్తించి తీసుకురావాలని యువజన సంక్షేమ అధికారి, డీఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, తదితర అల్పాహార ఏర్పాట్లను చేయాలని డిఎస్ఓ ను సూచించారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులతో పాటు త్రాగునీటి సదుపాయం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డిని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ఎవరు మిస్ కాకుండా ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులను ఆహ్వానించాలని నంద్యాల రూరల్, అర్బన్ తాసిల్దార్లను ఆదేశించారు.

# మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్









ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 28:
నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ షోరూమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఆభరణాల వ్యాపారిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్, తమ కొత్త షోరూమును నంద్యాల శ్రీనివాస్ నగర్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు . 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో అద్భుతంగా తీర్చిదిద్దిన ఈ కొత్త షోరూమ్, విభిన్న డిజైన్లు మరియు శైలులతో తయారుచేసిన అద్భుతమైన ఆభరణాల సేకరణలను అందిస్తూ, వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభూతిని అందిస్తుందని . ఈ శుభసందర్భంగా, 06వ ఏప్రిల్ 2025 తేదీ వరకు, ప్రత్యేక ఆఫర్లు అందిస్తుందని , వినియోగదారులు చేసిన ప్రతి కొనుగోలుపై, బంగారం బరువుకు సరిసమానమైన వెండి నాణెం ఉచితంగా అందుకుంటారన్నారు (షరతులు వర్తిస్తాయన్నారు). భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించాలనే మలబార్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రారంభించబడిన ఈ కొత్త షోరూమ్, తమ ప్రస్థానంలో మరొక ముందడుగును వేసిందన్నారు. నంద్యాలలో ప్రారంభించిన ఈ షోరూమ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మలబార్ బ్రాండ్ యొక్క 18 వ అవుట్లెట్, మరియు ఈ ప్రాంతంలో మలబార్ ఉనికిని మరియు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందనే మంత్రి ఫరూక్ తెలిపారు . అనంతరం వినియోగదారులు కొనుగోలు చేసిన బంగారు ఆభరణాలను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా కొనుగోలుదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మేనేజ్మెంట్ %డ% టీమ్ సభ్యులు,





శ్రీ సిరాజ్ పికె , రిటైల్ హెడ్ రెస్ట్ అఫ్ ఇండియా మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ నిఖిల్ చంద్రన్ , ఆంధ్రప్రదేశ్ జోనల్ హెడ్ మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ ఫయిజ్ , మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ కర్నూల్ షోరూం హెడ్ మాయిాజ్ , మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ నంద్యాల షోరూం హెడ్ వినియోగదారులు మరియు శ్రేయోభిలాషులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుర్చీల కోసం కొట్లాడుతూ ఉద్యోగులను వేధింపులు గురి చేస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి.

### -అధికారులను హెచ్చరించిన ఏఐటీయూసీ నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 28:
నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గత వారం ఒక పత్రికలో వేసిన విధంగా, అడిషనల్ సూపర్డెంట్ హవా నడుస్తుందా? నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి జీవో ప్రకారము పోస్టు లేకున్నా అధికారం చలాయిస్తూ, ఉద్యోగులపై వేధింపులకు గురి చేస్తున్నారని, నేను చెప్పిందే వేదం, నేను చెప్పిన మాటే వినాలి. ఇది నా ఇష్టం అని చలామణి అవుతున్న నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి అడిషనల్ సూపర్డెంట్ హవా నడుస్తున్నదనే గుస గుసలు వినపడుతున్న ఇంకా హవా కొనసాగిస్తున్నారంటే, వీరి యొక్క ధైర్యం ఏంటని, వారికీ ఎవరి సపోర్ట్ ఉందని ఏఐటీయూసీ నంద్యాల పట్టణకార్యదర్శి డి శ్రీనివాసులు ప్రశ్నించారు.నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఆరోగ్యం, తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యము సరిగా లేదని, మాకు డ్యూటీ షిఫ్టులు మార్చమని మొరపెట్టుకున్నారు. అయినప్పటికీ కరుణించడం పోనించి,ఆరోగ్యం సరిగా లేకపోతే ఉద్యోగం మానుకోమనిహాస్పిటల్ సిబ్బందిని నర్సింగ్ సూపరిండెంట్,గ్రేడ్ వన్, గ్రేడ్ 2 ఆఫీసర్లు మరియు అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారాని అన్నారు.నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల ఆరోగ్యం మెరుగు కోసం కంటే, రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను హింసించడమే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్న నర్సింగ్ సూపరిండెంట్ గ్రేడ్ 1 పుష్పలత , గ్రేడ్ 2 నిర్మల దేవి మరి కొందరి రెగ్యులర్ స్టాఫ్ నర్స్ లపై ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు.అసలు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రెగ్యులర్ సూపరింటెండెంట్ కంటే, పోస్ట్ శాంక్షన్ లేని అడిషనల్ సూపరింటెండెంట్ డా హవా నడుస్తుందా? మరియు డా" వెంకటేష్ చక్రం తిప్పుతున్నాడా.? రెగ్యులర్ సూపరింటెండెంట్ ఉన్నాడా? లేడా?అనే ప్రశ్నలు వస్తున్నాయన్నారు.అధికార పోటీతత్వం కోసం, పేద రోగులను గాలికి వదిలేసిన నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారులు, వారికీ వత్తాసు పలుకుతూ మిగతా క్రింది స్థాయి సిబ్బందిని ఇబ్బందులు పెడుతున్న అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు తెలిపారు. లేని పక్షం లో పక్క ఆధారాలతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం అవుతామని వారు హెచ్చరించారు.

# 10 వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు.

### -వివిధ పరీక్ష కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మార్చి 28:** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. పట్టణ కేంద్రంలోని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయడం జరిగింది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం జరిగింది. పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు, పరీక్షల నిర్వహణ ఆయా స్కూళ్ల సిబ్బంది మినహా ఎవరిని ఆ పరిసర ప్రాంతాల్లోకి రాకుండా బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద ఉన్నటువంటి జిరాక్స్ సెంటర్లు తెరవకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీసు శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

# దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్

### ముద్దాయి వద్ద నుండి సెల్ ఫోన్, కడియం ,బైక్ స్వాధీనం

### ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు క్రైమ్ మార్చి 28: జిల్లా పరిధిలోని ఆత్మకూరు పట్టణం నందు మార్కెట్ యార్డ్ దగ్గర గాయుబ్ అను వ్యక్తి ఈనెల 25వ తేదీ రాత్రి బీరువా షాపులో బయట నిద్రిస్తుండగా ముర్తుజావలి, రమణ అనువారు మోటార్ బైక్ పై వెళ్లి అతని నిద్ర లేపి డబ్బులు ఇవ్వమని బెదిరించి మూర్తి జావలి తన చేతికున్న కడియంతో కొట్టి గాయపరిచి అతని వద్ద నుంచి వెయ్యి రూపాయలు విలువ చేసే ఒక సెల్ ఫోను, 50 రూపాయలు తీసుకొన్నగా అతను కేకలు వేయడంతో మోటర్ బైక్ పై పారిపోవడం జరిగింది. అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు బందిపోటు దొంగతనముగా కేసు నమోదు చేయడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ సూచనతో ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. రాబడిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం ఉర్దూ స్కూలు వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుంచి మోటార్ బైక్ ను, కడియంను తీసుకొని అరెస్టు చేసి కోర్టుకు పంపడమైనది. ఈ కేసు నందు నారాయణరెడ్డి సిబ్బంది రవి, మదర్, శివరాం, లక్ష్మణ్, వెంకటస్వామి, రంగస్వామి, అమీర్ ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనపరచడం జరిగింది.

## మసీదుపురంలో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా.



ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 28: మహానంది మండలంలోని మసీదుపురం గ్రామంలో సీసీ రోడ్లను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి బాధ్యుడు, కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, ఎంపీపీ బుడ్డా యశస్విని,మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్ర మౌళీశ్వరరెడ్డి గారు , ఒంటెద్దు ప్రతాప్ రెడ్డి గారు , మండలం లోని అన్ని గ్రామల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది .?

# కన్నడ భక్తుల కోసం ప్రత్యేక రైలు.

### -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 28:**
ఉగాది పండుగను పురస్కరించుకొని కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి వందల కిలోమీటర్ల దూరం కాలినడకన కన్నడ, మరాఠి భక్తులు నంద్యాల జిల్లా శ్రీశైల పుణ్య క్షేత్రం చేరుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకొని తిరుగు ప్రయాణ సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు రైలు సౌకర్యం కల్పించినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.
శుక్రవారం ఒక ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలుపుతూ నంద్యాల, మార్కాపూర్ రోడ్ రైల్వేస్టేషన్ మీదుగా 31-మార్చి-2025 (సోమవారం) నాడు నడవనున్న, గుంటూరు-హుబ్లి-గుంటూరు ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలును కర్ణాటక, మహారాష్ట్ర వాసులు సద్వినియోగం చేసుకోవాలని, నంద్యాల మీదుగా శ్రీశైలానికి వెళ్లే భక్తులు, తిరుగు ప్రయాణంలో కూడా ఉపయోగించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# నిరుపేదలకు రంజాన్ తోఫా మరియు ఉగాది కిట్ల పంపిణీ.






ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 28:
నంద్యాల పట్టణంలోని 4వ వార్డు పార్కు రోడ్డులో ఖాదర్ బాషా యూత్ ఆధ్వర్యంలో నిరుపేద హిందూ ముస్లిం మహిళలకు పవిత్ర రంజాన్ మరియు ఉగాది పండగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో దాదాపుగా 200 మంది నిరుపేద మహిళలకు రంజాన్ కిట్లు మరియు ఉగాది కానుకలను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ బాబాన్, నంద్యాలఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు స్వాతి, మాజీ కౌన్సిలర్ రంగప్రసాద్ నాలుగవ వార్డు ఇన్చార్జ్ మజీద్,ఖాదర్ బాషా యూత్ అధ్యక్షులు ఖాదర్ బాషా సంఘసేవకురాలు శ్రీమతి వహీదా హాజరయ్యారు ముఖ్య అతిథి డాక్టర్ బాబన్ మాట్లాడుతూ..ఖాదర్ బాషా యూత్ వారు నిరుపేద హిందూ మరియు ముస్లిం నిరుపేదలకు రంజాన్ కిట్లు మరియు ఉగాది కానుక ఇవ్వడం సంతోషమని, భవిష్యత్తులో ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు. అనంతరం 200 మందికి నిరుపేదలకు రంజాన్ కిట్లు ఉగాది కానుకలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సభ్యులు ఖాదర్ భాష, కలాం షఫీ ఉల్లా, మెహబూబ్ భాష, గౌస్, రఫీ,అన్ను, జైలన్, వలి తదితరులు పాల్గొన్నారు.

# కరుణామయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నందు ఘనంగా తెలుగు భాష గొప్పతనం కార్యక్రమం.

**-ఉగాది పండుగ, రంజాన్ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించిన పాఠశాల కరస్పాండెంట్ దండే వెంకట నరేష్.**

**-ఇతర భాషలు నేర్చుకోవాలంటే తెలుగు తప్పనిసరి అని తెలియజేసిన పాఠశాల వ్యవస్థాపకులు దండే దస్తగిరి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 28: నంద్యాల పట్టణంలోని శ్యామ్ నగర్ నందు ఉన్న కరుణామయ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష గొప్పతనం గురించి ఉగాది, రంజాన్ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ దండే వెంకట నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాష గొప్పతనం గురించి విద్యార్థిని, విద్యార్థులు పద్యాలు, భావాలు, పాటల రూపంలో చెప్పడం జరిగిందని అలాగే తెలుగు రాష్ట్రాలలో ఘనంగా జరిపే పెద్ద పండుగలో ఉగాది మొదటిదని, షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి గురించి వివరించడం జరిగిందనీ, అలాగే ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ పండుగ విశిష్టత గురించి మరియు ఇస్లాం మత ప్రకారము ఐదు స్తంభాలలో ముఖ్యమైన ఉపవాస దీక్ష గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందని తెలిపారు. పాఠశాల వ్యవస్థాపకులు దండే దస్తగిరి మాట్లాడుతూ ఇంగ్లీషులో మాట్లాడాలి, ఇంగ్లీష్ నేర్చుకోవాలి అనుకుంటే తెలుగు భాష తప్పనిసరి అని, అన్ని భాషలు నేర్చుకుంటూ తెలుగు భాషను ప్రేమించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భగవన్నామస్మరణ ముక్తికి సోపానం.

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**



ఆంధ్ర ప్రగతి కొలిమిగుండ్ల మార్చి 28:
భగవన్నామ స్మరణ ముక్తికి సోపానమని, సకల కలుషితాలనుండి దూరం చేస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, కొలిమిగుండ్ల మండలం, రాఘవరాజు పల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు గత రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా శుక్రవారం గోపూజ, కుంకుమార్చన మరియు హోమము నిర్వహించారు. గత మూడు రోజులపాటు స్థానిక భజన మండలిచే భజనలు, గీతాప్రచారకులు జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు, భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎ.ఎరికెల రెడ్డి, ఎ.ఆదిరెడ్డి, ఎ.నారాయణ రెడ్డి, ఎ.గంగిరెడ్డి, ఎ.సాయి ప్రతాప్ రెడ్డి, బి. రాంబాబు, బి. రఘురామయ్య, బి. దస్తగిరి, ఎస్.శివాంజనేయులు, ఒ.రామసుబ్బయ్య, ఎ. భాస్కర్ రెడ్డి, ఎ. బాల నాగిరెడ్డి, ఎ. వెంకట్రామిరెడ్డి, ఒ.వెంకట సుబ్బయ్య, ఎస్.రామ్ కుమార్, టి.శ్రీనివాసులు, బి.బాల భూషణ్, యం.శ్రీనివాసులు, ఒ.శ్రీనివాసులు, యం.గోపాల్ రెడ్డి, ఎ.జనార్ధన్ రెడ్డి, ఒ వెంకట ప్రసాద్, ఒ.రమేష్, అంబటి రమాదేవి, వెంకటనారాయణమ్మ, ఎ.భారతి, జె.జయమ్మ,ఎ. పద్మ లక్ష్మి , పి.లక్ష్మీ, ఎస్.సావిత్రమ్మ, యం.రామలక్ష్మమ్మ, ఎ. సరోజ, బి. రాజేష్, ధర్మప్రచారకులు అంబటి చంద్రశేఖర్ రెడ్డి, రాముడు నాయక్, తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు పనులను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 28:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, పవిత్ర రంజాన్ నెల సందర్భంగా నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు 29 వ తేదీన సాయంత్రం 6 గంటలకు జరగబోయే ప్రత్యేక ఇఫ్తార్ విందు కార్యక్రమ పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నంద్యాల ముస్లిం మతపెద్దలు, మౌలానలు, ముఫ్తీలు, ఇమాములు మరియు ముస్లిం సోదరులు , ప్రజా ప్రతినిధులు , నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రూ ఆఫ్ చార్జీలు తగ్గించాలి, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి.

**ఆంధ్ర ప్రజలకు ఆత్మకూరు మార్చి 28:** జగన్ సర్కారు పోయి తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం వచ్చిన ప్రజలకు తప్పని విద్యుత్ షాక్ లు ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి పి సుధాకర్ లు అన్నారు.




శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సెకి ఒప్పందం రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను ఉపసంహరించాలని ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని విద్యుత్ కార్యాలయం ముందర ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డి ఇ జయశంకర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు సర్దుబాటు చార్జీల భారం ప్రజలపై మోపిందన్నారు. నిరుపేదలు మొదలు ఆగర్భ శ్రీమంతుల వరకు అందరికీ ఒకే విధమైన చార్జీలు విధించడమే పేదలకు సామాన్యులకు అది పెనుబారమే అవుతుందన్నారు. రెండు విడతలు కలిపితే రూ. 15485 కోట్లు భారం ప్రజలపై వేశారన్నారు. ప్రతి యూనిట్ కు నెలకు 1.46 నుంచి 1.65 అదనంగా చెల్లించవలసి వస్తుందని అన్నారు. ఎప్పుడూ ట్రూ ఆఫ్ చార్జీలు లేదా సర్దుబాటు చార్జీలు ప్రతిపాదించిన ప్రజల నుంచి అభిప్రాయాలు ఆహ్వానించి నియంత్రణ మండలి బహిరంగ విచారణ జరిపేది కానీ టిడిపి కూటమి ప్రభుత్వం ఆ సాంప్రదాయానికి సైతం తూట్లు పొడిచింది అన్నారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సెల్ఫీ ఒప్పందంపై విమర్శలు చేసిన టిడిపి నాయకులు ప్రజాప్రతినిధులు ఇప్పుడు అసలు కుంభకోణంపై నోరు ఎత్తడం లేదు అన్నారు. అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను బిగించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు సిద్ధమయ్యాయి రాష్ట్రంలో ఒకటి పాయింట్ 90 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు వైసీపీ ప్రభుత్వం పోయి టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విద్యుత్ బాణాలు తగ్గలేదు సరి కదా ఇంకా పెరుగుతున్నాయి కావున ప్రజలు మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. వీరన్న,సురేంద్ర, వీరన్న, ఏ. కిరణ్, మల్లయ్య, మహమ్మద్, అంబయ్య, నాగేంద్ర బాబు, శేషయ్య, ఉషనాళం,ముర్తుజా, రమణ, నారాయణ సుబ్బు నాయక్, స్వామి దాసు, శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల రామ్ చరణ్ యువత ఆధ్వర్యంలో

# ‘విలువల బడి’ కార్యక్రమం.













ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 28:
అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు వైభవంగా జరిగాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా రక్తదానం చేసిన వారికి నంద్యాల పట్టణ ప్రముఖుల చేత ప్రశంసా పత్రాలు పంపిణీ మరియు చిన్నారులకు విలువలు నేర్పించేటటువంటి అతి గొప్ప ప్రత్యేక కార్యక్రమం తో పాటు విలువల బడి ప్రారంభోత్సవం, కేక్ కటింగ్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఉద్యమ గాయకులు సంఘసంస్కర్త శ్రీ లెనిన్ బాబు ప్రముఖ డాక్టర్ నీలా ప్రసాద్ యాదవ్, డాక్టర్ సాకారం, జనసేన నాయకులు పిడతల సుధాకర్, రామ్ చరణ్ యువత అధ్యక్షులు మరియు జనసేన నాయకులు పబ్బతి రవికుమార్, నంద్యాల బ్లడ్ సెంటర్ ఇన్చార్జ్ అచ్చు,సుధా మోహన్ రెడ్డి, నాగేష్, సందీప్,సాయి జయంత్, మెగా అభిమానులు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# నంద్యాలలో క్షయ వ్యాధి నిర్ధారిత స్క్రీనింగ్ పరీక్ష ప్రారంభం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 28: క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం కింద నంద్యాల జిల్లాలో క్షయ వ్యాధి నిర్ధారిత అధునాతన పరీక్షా ప్రారంభ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు యు పి హెచ్ సి ఎన్జీవో స్కాయిల్లో ఉన్న సెంటర్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష క్షయ వ్యాధితో బాధపడుతున్న వారి కి ఎంతగానో ఉపయోగపడుతుంది. అదేవిధంగా 18 సంవత్సరాల పైబడిన కుటుంబ సభ్యులకు మరియు టీవీ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య వైద్య సిబ్బంది వేయడం జరుగుతుంది. దీనిద్వారా క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అన్నారు. క్షయ వ్యాధి స్కీనింగ్ పరీక్ష కిట్స్ జిల్లాలోని అన్ని సామాజిక మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పోగ్రామ్ ఆఫీసర్లు, టీబీ మెడికల్ ఆఫీసర్లు, ఏం టిఈపీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశలు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## నటి విష్ణుప్రియకు హైకోర్టులో ఎదురుదెబ్బ

బెట్టింగ్ యాప్స్ కేసులో నటి విష్ణుప్రియకు ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని నటి విష్ణుప్రియను హైకోర్టు ఆదేశించింది. చట్టప్రకారం దర్యాప్తు నిర్వహించాలని నిందితులకు నోటీసులు ఇచ్చి విచారణ చేయాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. మియాపూర్ పోలీసుస్టేషన్‌లో నమోదైన బెట్టింగ్ యాప్స్ ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేయాలని విష్ణుప్రియ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ తుకారాంజీ విచారణ చేపట్టారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వ్యక్తికి బెట్టింగ్ యాప్స్‌లో పెట్టుబడి పెట్టాలని విష్ణుప్రియ ప్రోత్సహించలేదని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఎంతో యువకులు ప్రాణాలు కోల్పోయారని చాలా మంది అప్పులపాలయ్యారని మియాపూర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఫణీంద్ర అనే వ్యక్తి తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు.

# సేకి ఒప్పందలను పూర్తిగా రద్దు చేసి, ప్రజలపై పెరిగిన విద్యుత్ బారాలను రద్దు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 28: వైసిపి ప్రభుత్వం హయంలో ఆదాని సంస్థ అయిన శక్తితో చేసుకున్న ఒప్పందాలను పూర్తిగా రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సూపరిండెంట్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ శాఖ జిల్లా అధికారి కార్యాలయ అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు రామచంద్రుడు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ,కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, సీనియర్ నాయకులు తోటమద్దులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు 60 మందికి పైగా పాల్గొనడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజులు మాట్లాడుతూ




గత వైసిపి ప్రభుత్వ హాయంలో అదాని సంస్థ అయిన సేకి తో విద్యుత్ ఒప్పందాలను పూర్తిగా రద్దు చేయాలి. ఆ ఒప్పందాలు చేసుకునేందుకు ఆదాని రాష్ట్ర ప్రభుత్వంలోని కొంతమందికి 1750 కోట్లు చెల్లించామని అమెరికాలో కోర్టులో బయటపడిన విషయం అందరికీ తెలిసినదే. ఆ అవినీతి స్కామ్ లో ఉన్న ప్రతి ఒక్కరిని తక్షణమే అరెస్టు చేసి, ఇప్పటికే ప్రజల పైన వేసిన దాదాపు 15 వేల కోట్ల విద్యుత్ భారాలను పూర్తిగా ఉపసంహరించుకోవాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు స్మార్ట్ మీటర్లను పెడితే పగలగొట్టండి అని చెప్పి ఈరోజు స్మార్ట్ మీటర్లను బిగించండి అంటూ హుకుం జారీ చేయడం జరుగుతుంది. రైతుల మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని పూర్తిగా ఎత్తివేయాలి రైతులకు ఇచ్చిన ఉచిత కరెంటు హామీని నెరవేర్చాలని,స్మార్ట్ మీటర్లను పూర్తిగా నిషేధించి ప్రజల పైన ఎలాంటి భారాలు లేకుండా చూడాలని అన్నారు.అదేవిదంగా పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, పరిశ్రమలకు, చిన్నచిన్న వ్యాపార దుకాణ సముదాయాలకు స్మార్ట్ మీటర్లను బిగించడం ద్వారా ఐదు వేలు వచ్చే కరెంటు బిల్లు, సర్ చార్జీ ట్రూ అప్ చార్జిలంటూ అదనపు చార్జీలతో కలుపుకుని 20 వేలకు పైగా వస్తుందని, ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు విన్నవించుకున్నారని, రాబోయే కాలంలో స్టార్ట్ మీటర్ల ను ఇంటింటికి బిగించే ప్రయత్నం చేయబోతున్నారని, ప్రజలంతా స్మార్ట్ మీటర్లను మా ఇంటికి బిగించవద్దని తిరగబడాలని లేకుంటే విద్యుత్ బారాలు ఎక్కువ అవుతాయని, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల వినియోగం సాధారణ ప్రజలకి ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియదని, ఎప్పుడు కట్ అవుతే అప్పుడు రీఛార్జ్ చేసుకునే పద్ధతి తెలియదని, కావున ప్రజలంతా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని వెంటనే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి మేము వస్తే పూర్తిగా రద్దు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. అదేవిధంగా కోర్టులో స్మార్ట్ మీటర్ల ను పూర్తిగా రద్దు చేయాలని కేసు దాఖలు చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇప్పుడు ఇప్పుడు ఏ విధంగా స్మార్ట్ మీటర్లను పెట్టమని చెప్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎన్నికల ముందు ఇచ్చిన మాట్లాడిన మాటలు ఏమయ్యాయని అన్నారు. రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వానికి కరెంటు షాక్ తప్పదని హెచ్చరించారు.

# బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా శీలం భాస్కర్ నాయుడు.



ఆంధ్ర ప్రగతి డోన్, మార్చి 28: బార్ అసోసియేషన్ కు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో సీనియర్ న్యాయవాది శీలం భాస్కర్ నాయుడు 159 ఓట్ల మెజారిటీ తో డోన్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గెలుపొందిన అనంతరం డోన్ ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా తన క్యాంప్ ఆఫీసులో కలిశారు.ఈ సందర్భంగా శీలం భాస్కర్ నాయుడు మాట్లాడుతూ నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని,బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, అలాగే అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, సీనియర్ అడ్వకేట్ కృష్ణమూర్తి, బాలకృష్ణ,శీలం రాజేష్,అగ్గి మోహన్,దొరపల్లె రాముడు, మద్దయ్య, ఉడలపాడు నాగేంద్ర,కుల్లాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటాం.

**-రూ.5,000 ఆర్థిక సాయం అందజేత.-జనసేన నాయకులు మల్లికార్జున.**



ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 28: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే జనసేన పార్టీ లక్ష్యం అని,తమ వంతు సహాయంగా ఆర్థిక చేయూత అందిస్తానని జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున పేర్కొన్నారు.

శుక్రవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి గ్రామానికి చెందిన మహిళ భర్త మృతి చెందగా, అనారోగ్యంతో బాధపడుతూ, గత కొంత కాలంగా తన కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఆర్ఎస్ గాజులపల్లె జనసేన పార్టీ నాయకుడు నల్లబోతుల మల్లికార్జున వారి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.5000 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు.ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, బోనాసి ప్రసాద్, కులాయి, కళ్యాణ్, శ్రీను, వేణు, హరి తదితరులు పాల్గొన్నారు.

# బీడు భూముల్లో ఉద్యాన పంటలు ప్రోత్సహించాలి.

**-రైతుల పెట్టుబడి తగ్గాలి....తలసరి ఆదాయం పెరగాలి.-డ్రోన్ టెక్నాలజీ వినియోగం పెరగాలి.**

**-డ్రిప్ ద్వారానే రసాయనిక ఎరువులు వినియోగించాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 28:** జిల్లాలో ఖరీఫ్ చివరలో 2 లక్షల ఎకరాల్లో మూడు నెలలు సెనగ పంట సాగుకు మాత్రమే పరిమితమై మిగిలిన కాలాన్ని వృధాగా ఉంచుతున్న బీడు భూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో నాణ్యమైన ఉల్లి, మిర్చి, పసుపు పెంపకం కోసం హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వర్క్ షాప్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. హార్టికల్చర్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, మార్క్ ఫెడ్ డిడి హరినాథ్ రెడ్డి, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, మహానంది హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా.ముత్యాలనాయుడు, కిషోర్ కుమార్, యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బాలరాజు, ఐటిసి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్, డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి వెంకట్ గౌడ్, ఎఫ్పిఓలు, హార్టికల్చర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల మండలాల్లో ఖరీఫ్ చివరిలో మూడు నెలలు మాత్రమే 2 లక్షల ఎకరాల్లో సెనగ పంట వేసి తర్వాతి 9 నెలల సమయమంతా బీడు భూములుగా వదిలేస్తున్నారని సంబంధిత భూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. సదరు మండలాల జీవన ప్రమాణాల కంటే ఇతర మండలాల తలసరి ఆదాయం ఎక్కువగా వుంటోందన్నారు. దీంతో రైతాంగంతో పాటు జిల్లా అభివృద్ధికి నష్టం వస్తుందని సంబంధిత భూముల్లో ఉద్యాన వాణిజ్య పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 43 శాతం అభివృద్ధి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారానే రంగాల పైనే ఆధారపడి ఉందని కలెక్టర్ తెలిపారు. అలాగే సర్వీసు విభాగం నుండి 39 శాతం, పరిశ్రమల నుండి 18 శాతంఅభివృద్ధికిదోహదపడుతున్నాయన్నారు. ప్రధానంగా ఉద్యాన శాఖ నుండి 7వేల కోట్లు,పశు సంవర్ధక శాఖ నుండి మరో 7 వేల కోట్లు, వ్యవసాయ శాఖ నుండి 3 వేల కోట్లు, చేపల పెంపకం ద్వారా వెయ్యి కోట్లు వెరసి మొత్తం 17 వేల కోట్లు జిల్లాకు గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్ గా ఆదాయం వస్తుందని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో 17 వేల కోట్ల నుండి 22 వేల కోట్ల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటూ రైతుల పెట్టుబడి తగ్గించి తలసరి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉద్యానవన పంటల పరంగా మామిడి, మిరప, పండ్లు జిల్లా అభివృద్ధికి తోడ్పడుతున్నాయని... అదే విధంగా పూల మొక్కల పెంపకానికి సంబంధించి 5 వేల ఎకరాల్లో చామంతి, వెయ్యి ఎకరాల్లో మల్లె, ఐదు వందల ఎకరాల్లో గులాబీ పంట వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎకరాకు 26 మెట్రిక్ టన్నుల అరటి దిగుబడి ఉంటే అదే బంచ్ ప్రొటెక్షన్ చేయడం ద్వారా ఎకరాకు 40 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. చిరుధాన్యాలు చక్కగా ప్రాసెసింగ్ చేసి బ్రాండింగ్ ఇవ్వడంతో పాటు మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంటలకు అవసరానికి మించి యూరియా వెయ్యడం వల్ల భూసారం తగ్గి దిగుబడి తగ్గుతుందన్నారు. ఇందుకోసం డ్రిప్ ద్వారానే రసాయనిక ఎరువులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సాయిల్ రేక్లమేషన్ చేయడం ద్వారా భూసారం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అవసరాన్ని మించి పంటకు నీరు ఇవ్వడం వల్ల భూమిలో ఉన్న మైక్రో న్యూట్రియెంట్స్ నిల్వ ఉండే అవకాశం ఉండదన్నారు. గతంలో దొరికిన మాదిరిగా కూలీలు దొరకడం లేదని అందుకు డ్రోన్స్ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లాలో 400 హెక్టార్లలో పామ్ఆయిల్ పంట వేయడం జరిగిందని అందుకు రైతులు కూడా పెద్ద ఎత్తున ముందుకు రావడం జరిగిందన్నారు. పంట చేతికి



వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాల వల్ల తక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని అందుకు పోస్ట్ హార్వెస్టింగ్ ద్వారా చర్యలు చేసుకోవాలని, అందుకు ఖరీఫ్ లో ఉన్న పంటను నిల్వ చేసుకొని రబీలో అమ్మడం ద్వారా ఎక్కువ శాతం రాబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందుకు నిల్వ, డ్రయింగ్, కోల్డ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహానంది ఆలయంలో దేవునికి వాడిన పూల ద్వారా అగరబత్తీలు తయారు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో పండించిన పంటలకు వాల్యూ యాడ్ చేయడం, డ్రిప్ ఇరిగేషన్, పండ్ల తోటల పెంపకం విస్తృతంగా చేపడితే జిల్లా ముందంజలో ఉండే అవకాశం ఉంటుందన్నారు.

జిల్లాలో సుమారుగా 4.5 లక్షల పశు సంపద ఉందని తద్వారా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. భూములను ఖాళీగా ఉంచకుండా పశుగ్రాసాన్ని ఉత్పత్తి చేయాలన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రిజర్వాయర్లలో చేపల పెంపకాన్ని ముమ్మరంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

అంతకుముందు వివిధ యూనివర్సిటీల శాస్త్రవేత్తల పంట పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం మహానంది బనానా ఫార్మర్ సొసైటీ, బొల్లవరం ఫార్మర్ కమిటీ సభ్యులైన హుస్సేన్, అనురాధను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

# నిరుపేద ముస్లిం మహిళలకు చీరెలు పంపిణీ.

**-రంజాన్ మాసంలో సేవ చేసే భాగ్యం కలుగుతుంది.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 28:** పవిత్ర రంజాన్ మాసంలో సేవచేసే భాగ్యం అల్లా కల్పిస్తున్నారని మాజీ కౌన్సిలర్ కరిముల్లా పేర్కొన్నారు.గుడిపాటి గడ్డ లోని బొంతల వీధిలో నీ 9 వార్డులో కొన్నేళ్లుగా రంజాన్ పండుగ సందర్భంగా 500 మందికి చీరెలు పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కరిముల్లా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అల్లా దయవల్ల సేవచేసే భాగ్యం కలుగుతుందని అన్నారు.నా శక్తిమేర ప్రతి ఏటా 500 మందికి చీరెలు పంపించేస్తున్నానని అన్నారు.గతంలో ఈ వార్డు ప్రజల ఆశీర్వాదాలతో కౌన్సిలర్గా ఎన్నికయ్యాను అన్నారు.వార్డ్ ప్రజల ఋణం తీర్చుకుంటున్నాని పేర్కొన్నారు.రంజాన్ మాసంలో పేదలకు తోచిన సహాయం చేయాలన్నారు.ప్రజలు అందరూ సుఖశాంతులతో ,ఆయరారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో బాధ పడుతున్న విద్యార్థి కి ఆర్థిక సహాయం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 28: పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామానికి చెందిన జీవీ నాగయ్య కుమారుడు రిషికేష్ కర్నూలులోని ప్రైవేటు పాఠశాలలో చదువుతూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్నాడు. ఈ సమయంలో రిషికేశ్ బ్రెయిన్ స్ట్రోక్ కు గురై బాధపడుతున్నాడని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్నవిశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి వారి కుటుంబానికి చేయూతనిస్తూ ఆపరేషన్ కొరకు 25వేల రూపాయలు వారి అకౌంట్ కు పంపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం సామాజిక మాధ్యమం ద్వారా తెలుసుకొని మాత్రమే ఈ సహాయం చేయడం జరిగిందని , వీలైన వారందరూ ఇలాంటి వారికి సహాయం చేయాలని అభ్యర్థించారు.

# ఎండిపోతున్న వరి పంటలకు సాగు నీరు అందించండి.

ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 28:పంటలు చేతికొచ్చే సమయంలో సాగునీరు లేక వరి పంటలు ఎండిపోతున్నాయని, సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కోటకొండ భాష, సిపిఎం నాయకులు మద్దిలేటి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని జంగిల్ స్వామి రస్తా సమీపంలోని కుంట కింద రైతులు సాగు చేసే వరి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి కాలం ప్రారంభంలో సాగునీరు అందక వరి పంటలు ఎండిపోయి బీటలు వారుతున్నాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులకు సాగునీటి కొరత లేకుండా చూడాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, సాగునీరు ఇచ్చి అన్నదాతలను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు నాగేంద్ర, నాగార్జున, మోహ్రాజ్, జమీర్ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

## వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీంలక షెడ్యూల్



న్యూఢిల్లీమార్చి 28, ఆంధ్ర ప్రగతి :
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

------

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన?

## వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు




న్యూఢిల్లీ,మార్చి 28, ఆంధ్ర ప్రగతి :
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.

# శనగరైతులకు కేంద్రం ఊరట

## దిగుమతులపై 10శాతం సుంకం విధింపు

న్యూఢిల్లీ,మార్చి 28, ఆంధ్ర ప్రగతి :
దేశంలో ఈ ఏడాది దేశీ శనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది. దేశంలోని రైతులకు మేలు జరిగేలా ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి శనగ దిగుమతులపై 10శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పాటించిన సుంకం లేని విధానాన్ని రద్దు చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. బదులుగా ఏప్రిల్ 1 నుండి దేశీ శనగపై 10దిగుమతి సుంకాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. దేశంలో ఈ ఏడాది చనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేస్తున్నందున ఈ చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చిందని కేంద్రం చెబుతోంది. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా దేశీ శనగ పై ప్రభుత్వం 10శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. గత సంవత్సరం మే నెలలో, దేశీయ లభ్యతను పెంచడానికి, ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం సుంకం లేని శనగ దిగుమతిని అనుమతించింది. దిగుమతి సుంకం మినహాయింపు మార్చి 31, 2025 వరకు వర్తిస్తుంది. ఈ మార్పుకు సంబంధించి ఈ నెల 27న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ డేటా ప్రకారం, చనగ ఉత్పత్తి 2024-25లో 11.5 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. అయితే, ఇది గతేడాది ఇది 11 మిలియన్ టన్నులు.

# పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రతిపాదన

## తిరస్కరిస్తూ తిప్పి పంపిన కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి 28, ఆంధ్ర ప్రగతి :
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో.. ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# వేసవి ఎండలతో తాగునీటి సరఫరాపై దృష్టి

## అధికారులతో సమీక్షించిన మంత్రి నారాయణ



అమరావతి,మార్చి 28, ఆంధ్ర ప్రగతి :
ఎండలు దంచికొడుతున్నాయి.. రికార్డుస్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.. దీంతో, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఫోకస్ పెట్టింది ఆంధప్రదేశ్ ప్రభుత్వం.. మరోవైపు.. మున్సిపాలిటీల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మంత్రి నారాయణ దృష్టిసారించారు.. తాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు..వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.. తాగు నీరు సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు.. మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న తదితరులు పాల్గొన్నారు.. వారంలో మూడు సార్లు డ్రింకింగ్ వాటర్ సరఫరాపై సమీక్ష చేస్తానని వెల్లడించారు మంత్రి నారాయణ.. శివారు ప్రాంతాలకు కూడా అవసరమైన మేర డ్రింకింగ్ వాటర్ స్లపై చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.. పారిశుధ్యం పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.. చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు మంత్రి నారాయణ..

# ఇక టూవీలర్‌దారులకు రెండు హెల్మెట్లు

## బండి కొనేప్పడే అంటగట్టే ఆలోచన

న్యూఢిల్లీమార్చి 28, ఆంధ్ర ప్రగతి :
దేశంలో నిరంతరం రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు, వాహనదారుల ప్రాణాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంది. ఈ క్రమంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కొన్ని మార్పులను కూడా తీసుకొస్తోంది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కర్ కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. దీని ప్రకారం ఇకపై దేశంలో టూవీలర్లను ఖచ్చితంగా ఐఎస్ఐ సర్టిఫికేషన్ కలిగిన రెండు హెల్మెంట్లతో కలిపి విక్రయించాలని పేర్కొన్నారు. ఇదే అమలులోకి వస్తే ద్విచక్రవాహం కొనే వ్యక్తులకు బండి డెలివరీతో పాటు- రెండు హెల్మెట్లు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందిజ కేంద్ర మంత్రి గడ్కరీ ఈ విషయాన్ని దిల్లీలో జరిగిన ఆటో సమ్మిట్ కార్యక్రమంలో మాట్లాడుతూ వెల్లడించారు. ఈ ప్రతిపాదనను దేశంలోని టూవీరల్స్ హెల్మెట్ తయారీదారుల అసోసియేషన్ స్వాగతించింది.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గడ్కరీ ఆదేశం కీలకమైనదిగా తెలుస్తోంది. దేశంలో చాలా కాలంగా ఎదుర్కొంటు-న్న రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించటానికి ఇది దోహదపడే చర్యగా ఆటో రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఐఎస్ఐ నాణ్యతా ప్రమాణాలు కలిగిన హెల్మెంట్లను వాహనదారులు ఉపయోగించేలా ఇది ప్రేరేపిస్తుందని హెల్మెట్ తయారీదారుల సంఘం అభిప్రాయపడింది.

# జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదుకు నో

## పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,మార్చి 28, ఆంధ్ర ప్రగతి :స్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యహహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ- విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

# 47 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల ప్రకటన

అమరావతి,మార్చి 28, ఆంధ్ర ప్రగతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే మెజార్టీ పదవుల్లో కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలను కూర్చోబెట్టిన ప్రభుత్వం.. మరో 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది.. 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి.. ఆ తర్వాత వారి పేర్లను ప్రకటించింది.. తాజాగా ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టీడీపీ నేతలకు, 8 జనసేన పార్టీ నేతలకు, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది తెలుగుదేశం పార్టీ.. ఇక, కూటమి ప్రభుత్వం ప్రకటించిన 47 మార్కెట్ కమిటీ-లకు సంబంధించిన.. కమిటీలతో పాటు-.. కమిటీ- చైర్మన్‌గా ఎంపికైన నేతల పేర్లు.. వారు ఏ పార్టీకి చెందినవారు అనే విషయాన్ని జాబితాగా విడుదల చేశారు.

1 నరసుపల్లి వెంకటనాయుడు టీడీపీ
2 శ్రీమతి. కోడర్క కళావతి టీడీపీ
3 నర్సీపట్నం రుట్టాల శేఖర్ కుమార్ టీడీపీ
4 పలాస మూల శ్రీనివాసరావు టీడీపీ
5 రంపచోడవరం లోతా లక్ష్మణరావు టీడీపీ
6 సాలూరు ముట్యారు సూర్య నారాయణ టీడీపీ
7 కొత్తవలస చొక్కాకుల మల్లా నాయుడు టీడీపీ
8 పశ్చిమ విశాఖపట్నం తోట శివ ప్రసాద్ టీడీపీ
9 పాలకొండ బిడ్డిక సంధ్యారాణి JSP
10 యలమంచిలి తట్ట లోవ కుమారి JSP
11 దెందులూరు గారెపాటి రామదాస్ టీడీపీ
12 ఏలూరు మామిళ్లపల్లి ప్రభు సారధి టీడీపీ
13 జగంపేట అడ్డాల భరత్ బాబు టీడీపీ
14 మండపేట చింతపల్లి రామకృష్ణ టీడీపీ
15 తణుకు కొండేటి శివ టీడీపీ
16 పిఠాపురం వాకాడ దేవిల్లి టిడిపి
17 కాకినాడ రూరల్ కరప ముద్రగడ రమేష్ టీడీపీ
18 గన్నవరం (ఎస్సీ) గన్నవరం వరుపుల పద్మ టీడీపీ
19 తాడేపల్లిగూడెం చాపల మంగ బాయి టీడీపీ
20 నరసాపురం ఎలమంచిలి భాస్కర్ టీడీపీ
21 గుడివాడ కావూరి ప్రసాద రావు టీడీపీ
22 బంటుమిల్లి వర్రి శ్రీనివాస్ రెడ్డి టీడీపీ
23 గుడ్లవల్లేరు కాగిత కృష్ణారావు టీడీపీ
24 పామర్రు జె.అర్జునరావు టీడీపీ
25 మంగళగిరి జవది ఖాన్ చంద్ JSP
26 నర్సరావుపేట పత్తిపాటి శ్రీకాంత్ టీడీపీ
27 కనికపాడు కొమ్మాడి శేష రమేష్ కోటేశ్వరరావు టిడిపి
28 సత్తెనపల్లి కోట రామారావు JSP
29 గుంటూరు తోట లక్ష్మీ ప్రసన్న టీడీపీ
30 మొవ్వ దోనేల వెంకట రెడ్డి టీడీపీ
31 పిడుగురాళ్ల తీగల శ్రీనివాస్ రెడ్డి టీడీపీ
32 బత్తుల వెంకటేశ్వర రెడ్డి టీడీపీ
33 నందిగామ రజనీ
34 నగరి డాక్టర్ రజనీ JSP
35 పీలేరు చుక్కా రమేష్ టీడీపీ
36 యర్రగొండపాలెం జి. ఆనంద్ కుమార్ టిడిపి
37 కనిగిరి కలిముత్తు టీడీపీ
38 GD నెల్లూరు శ్రీమతి. జి. లక్ష్మీదేవి JSP
39 హిందూపూర్ యు. అశ్వత నారాయణ రెడ్డి టీడీపీ
40 కళ్యాణదుర్గం లక్ష్మి JSP
41 రాయదుర్గం బి. లక్ష్మీదేవి JSP
42 అనంతపురం అర్బన్ గుర్రం గారి వెంకట రవీంద్ర టీడీపీ
43 పెనుకొండ అంగల బాబు టీడీపీ
44 పుట్టపర్తి సుంకర లక్ష్మి టీడీపీ
45 కదిరి నాజా సాహెబ్ బి.జె.పి
46 పత్తికొండ నాజా సాహెబ్ BJP
47 ధర్మవరం కురివ మలీలమ్మ టీడీపీ

# ఎంజాయిబుల్ ఎడ్యుకేషన్... లోకేష్ 'నో బ్యాగ్ డే' కీలక లక్ష్యాలివే!

అమరావతి,మార్చి 28, ఆంధ్ర ప్రగతి :
బరువైన బ్యాగులు.. బ్యాగుల నిండా పుస్తకాలు.. చూసేవారికి వెళ్తోంది చదువుకోవడానికేనా అనే సందేహాలు.. ర్యాంకుల వేటలో ఈ పుస్తకాల మోతతో.. మస్తిష్కానికి పుస్తకం తప్ప మరో ఆలోచన లేని పరిస్థితులు.. దీంతో బాల్యం అంటే పుస్తకాలు, మార్కులు తప్ప మరొకటి లేకుండా గడిచిపోతున్న వ్యవహారాలు.. ఈ సమయంలోనే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

బాల్యం అంటే.. కేవలం పుస్తకాల మోత మాత్రమే కాదని.. ఆ మోతలకు, రొటీన్ ఆలోచనలకు స్వస్థి పలికేలా అడుగులు వేశారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు బ్యాగుల మోత తప్పించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే... నో బ్యాగ్ డే అమలు చేస్తోన్నారు. దీనివల్ల... నెలలో ఒక్క రోజైనా బ్యాగు లేకుండా స్కూలుకు వెళ్లి.. సరికొత్త విషయాలపై అవగాహన, ఆసక్తికి పెంచుకునేలా చేస్తున్నారు.

ఈ క్రమంలోనే ప్రతి నెలా మూడో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో నో బ్యాగ్ డే అమలు చేస్తున్నారు. ఈ సమయంలో ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. నెలలో ఒక రోజు కాదు.. వారంలో ఒకరోజు కచ్చితంగా కేవలం పాఠ్యపుస్తకాల చదువులు మాత్రమే కాకుండా.. ఎన్నో విషయాలపై విద్యార్థి దశలో అవగాహన, ఆసక్తి పెంచుకునేలా ఆలోచన చేశారు. ఈ విషయాన్ని ఇటీవల ఎక్స్ లో వెల్లడించారు.

ఇందులో భాగంగా... ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని.. ఇప్పటివరకు మూడో శనివారం మాత్రమే ఉన్న నో బ్యాగ్ డేని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం అమలుచేస్తామని.. ఆ రోజు విద్యార్థులకు క్విజ్ లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

మరోవైపు... పాఠశాల విద్యలో సమగ్ర సంస్కరణలతో లోకేష్ దూసుకుపోతున్నారనే చర్చ వినిపిస్తోంది. ఈ రకమైన




చొరవ విద్యార్థులను స్కిల్ టెస్ట్స్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పెల్ బీ పోటీలు, వృత్తి విద్య, లలిత కళలు, ప్రదర్శన కళలు, మార్క్ పార్లమెంట్ సెక్షన్స్ మొదలైనవాటికి అవసరమైన నైపుణ్యాలతో సన్నంధం చేయడం ఏపీ విద్యాశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. నో బ్యాగ్ డే నాడు ఇవన్నీ అమలుచేయనుంది. ఇదే సమయంలో... పాఠాంశాల్లో వృత్తి విద్యను చేర్చడం జరుగుతుంది. దీనివల్ల విద్యార్థులకు వివిధ చేతిపనులలో ఆచరణాత్మక అనుభవం లభిస్తుంది. అదేవిధంగా.. ప్రత్యేక విద్యావేత్తలు, కెరీర్ %మ% మానసిక ఆరోగ్య సలహాదారులు సామాజిక పరస్పర చర్య, నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించిన పలు వినోద ఆటలతో కార్యకాలాపాలను నిర్వహిస్తారు.అదేవిధంగా... కేవలం విద్య మాత్రమే కాదు, ప్రతీ విద్యార్థికి నైతిక విలువలు కూడా నేర్పించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మార్గదర్శకాలను అనుసరించి విలువ ఆధారిత విద్యాసెషన్స్ వల్ల విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందిస్తాయి. ఇవి వారికెంతగానో ఉపయోగపడతాయి.వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పలు ఏకపక్ష విధానాల కారణంగా.. లక్షలాది మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తప్పుకున్న పరిస్థితి. వీటికి సంబంధించిన గణాంకాలు ఇప్పటికే లోకేష్ ఏపీ అసెంబ్లీలో వెల్లడించారు! ఈ క్రమంలో... వరుసగా రెండు నుంచి మూడు నెలలు విద్యార్థులు గైర్హాజరైతే.. వారి వివరాలను డ్రాప్ బాక్స్ లో ఉంచారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,94,863 మంది విద్యార్థుల పేర్లను ఈ డ్రాప్ బాక్స్ లో నమోదు చేశారు. అయితే.. 10వ తరగతి ఫెయిల్, ఐటీఐ, పాలిటెక్నిక్ లలో ఉన్న విద్యార్థులను మినహాయించి గత విద్యా సంవత్సరంలో డ్రాప్ అవుట్ అయినవారి సంఖ్య 4,85,662గా తేలింది. ఇదే సమయంలో ఆర్థిక ఇబ్బందులు కూడా ఈ డ్రాప్ అవుట్స్ కి కారణం అని తేలింది.'అమ్మ ఒడి' అమలు చేశామని, సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా చేశామని చెప్పే గత ప్రభుత్వ హయాంలో 1,75,254 మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా డ్రాప్ అవుట్ అయ్యారనే లెక్కలు చెబుతున్నాయి! ఈ క్రమంలో... తాజా పరిశోధనల్లో 6,178 మంది విద్యార్థులు మరణించినప్పటికీ వారి పేర్లు డ్రాప్ బాక్స్ లోనే ఉన్నాయని చెబుతున్నారు.

ఇదే సమయంలో... తల్లితండ్రులు వలసల కారణం 82,103 మంది, అనాథలకు సరైన ఆశ్రయం లేక 1,632 మంది వారి విద్యను కొనసాగించలేకపోయారు. దీనికితోడు సమీపంలో పాఠశాలలు లేకపోవడం, తగినంత రవాణా సౌకర్యాలు లేకపోవడం వల్ల 44,818 మంది విద్యార్థులు చదువు మానేశారు.

ఈ నేపథ్యంలోనే నారా లోకేష్ నో బ్యాగ్ డే కి.. విద్యా అభివృద్ధితో పాటు ప్రతీ వారం విద్యార్థులకు సంతృప్తికరమైన, ఆకర్షణీయమైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా చేసుకుంది. అయితే... ఇది ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థలో సమూల మార్పులతో లోకేష్ ముందుకు రాబోతున్నారని తెలుస్తోంది. ఈ వేగవంతమైన సాంకేతిక పోటీ ప్రపంచంలో.. విద్యార్థుల భవిష్యత్తును అద్భుతంగా రూపొందించడానికి ఏపీ విద్యాశాఖ మంత్రి అపూరుపమైన కృషిని, సమయాన్ని అంకితం చేస్తున్నారనే చెప్పాలి.



# వెంకటేశ్‌తో హరీశ్ శంకర్ సినిమా

ఇటీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించాడు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్. దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ చిత్రం పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఈ సినిమా ద్వారా వెంకటేష్ తన కెరీర్‌లో అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమా విజయంతో ఉత్సాహంగా ఉన్న ఈ స్టార్ హీరో, తన తదుపరి చిత్రాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెంకటేష్ వివిధ దర్శకుల నుంచి కథలు వినడంలో బిజీగా ఉన్నాడని సమాచారం. ఈ సందర్భంలోనే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కూడా ఓ కథను వెంకటేష్‌కు వినిపించినట్లు తెలుస్తోంది. ఈ కథ వెంకీకి నచ్చడమే కాకుండా, నిర్మాత సురేష్ బాబు కూడా దీన్ని ఆమోదించినట్లు వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌ను వెంకటేష్ ఖరారు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రం వెంకటేష్ కెరీర్‌లో 77వ సినిమాగా రానున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది. సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా తర్వాత హరీశ్ శంకర్‌కి అసలు హిట్ లేదన్న విషయం తెలిసిందే. దువ్వాడ జగన్నాథం సినిమా కలెక్షన్స్ సాధించిన కూడా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ అంటూ వచ్చి డిజాస్టర్‌ను అందుకున్నాడు. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసి మీదా ఉన్న హరీశ్ శంకర్ ప్రస్తుతం వెంకీమామ కోసం సాలిడ్ కథ రెడీ చేసినట్లు తెలుస్తుంది.

# కొత్త లుక్స్‌తో హల్‌చల్ చేస్తున్న అనన్యపాండే



బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. గెహరాయియా, ఖో గయే హమ్ కహా, కంట్రోల్, కాల్ మీ బే వంటి ప్రాజెక్ట్‌లలో ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.

# రూ.700 కోట్ల బడ్జెట్‌తో హృతిక్‌రోషన్ సినిమా

బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకొచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.



# క్రేజీ కాంబో

## విజయదేరవకొండతో కీర్తిసురేష్ సినిమా



'మహానటి'తో జాతీయ ఉత్తమ నటి అవార్డు అందుకున్న కీర్తి సురేష్ ఈ మధ్య తెలుగులో కనిపించడం లేదు. గతేడాది వివాహం బంధంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. గతంలో హోమ్లీగా కనిపించే ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్‌లోకి వెళ్లగానే తనలోని మరో కోణాన్ని బయటపెట్టింది. బేబీ జాన్‌తో ఆమె గ్లామర్‌కి నార్త్ జనాలు ఫిదా అయిపోయారు. దీంతో సినిమా డిజాస్టర్ అయినా కీర్తి మాత్రం మంచి మార్కులే కొట్టేసింది. పెళ్లి తర్వాత దూకుడి పెంచిన కీర్తి మళ్లీ టాలీవుడ్‌పై ఫోకస్ పెట్టింది. దీంతో ఆమెకు వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. నితిన్, వేణు యెల్దండి కాంబినేషన్లో దిల్ రాజు నిర్మిస్తోన్న 'ఎల్లమ్మ'లో కీర్తి సురేష్ నటిస్తోందంటూ వార్తలొస్తున్నాయి. ఈ క్యారెక్టర్ కోసం ముందుగా సాయిపల్లవిని అడిగితే డేట్స్ అడ్జస్ట్ లేక నో చెప్పేసిందట. దీంతో ఆమె ఆఫర్ కీర్తి వద్దకు చేరినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై యూనిట్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. తాజాగా ఈ భామ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ పక్కన ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' అనే సినిమాలో నటిస్తున్నాడు. దీని తర్వాత 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్ధన్' మూవీ చేయనున్నాడు. దీనికి దిల్ రాజు నిర్మాత. ఈ ప్రాజెక్టులో కీర్తి సురేష్‌ని తీసుకుంటే కాంబినేషన్ అదిరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారట. ఇక సుహాస్ పక్కన 'ఉప్పు కప్పురంబు' మూవీ ఇప్పటికే కన్ఫామ్ అయిన సంగతి తెలిసిందే. జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకుని 'మహానటి'గా కీర్తించబడుతోన్న కీర్తి సురేష్ ఇకపై కమర్షియల్ బాటలో నడుస్తూ గ్లామర్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకోవాలని తెగ ఆరాటపడుతోందట. చాలామంది హీరోయిన్లు కెరీర్ తొలినాళ్లలో గ్లామర్ పాత్రలు చేసి పెళ్లి తర్వాత హోమ్లీగా కనిపించడానికి ప్రయత్నిస్తారు. కీర్తి మాత్రం ఇన్నాళ్లూ కాస్త పద్ధతిగా కనిపించి పెళ్లి తర్వాత గ్లామర్ ట్రీట్ ఇవ్వడానికి తెగ కష్టపడుతోంది. బాలీవుడ్‌కి వెళ్లిన తర్వాత తత్వం బోధపడి ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉండొచ్చని ఫాన్స్ అనుకుంటున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులను లైన్లో పెడుతోన్న కీర్తికి ఒకట్రెండు హిట్లు పడ్డాయంటే ఇప్పట్లో ఆమె కెరీర్‌కు ఢోకా ఉండదు. ఇక బాలీవుడ్‌లో 'బేబీ జాన్' తర్వాత రాకింగ్ స్టార్ రణబీర్ కపూర్ పక్కన కీర్తి ఛాన్స్ కొట్టేసినట్లు ప్రచారం జరుగుతోంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కే ఈ మూవీలో కీర్తి సురేష్ గ్లామర్ షోకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. అయితే ప్రస్తుతం రామాయణ, లవ్ అండ్ వార్‌బీ యానిమల్ పార్క్ వంటి చిత్రాలతో రణబీర్ బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందో క్లారిటీ లేదు.



# పూరీ జగన్నాథ్ సినిమాకు నో చెప్పాను: రకుల్ ప్రీత్ సింగ్

పెళ్లి చేసుకున్న తర్వాత కూడా రకుల్ ప్రీత్ సింగ్ తన యాక్టింగ్ కెరీర్ ను కొనసాగిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. చదువుకునే రోజుల్లోనే తాను మోడలింగ్ ఇండస్ట్రీకి వచ్చానని... అప్పుడు తనకు సినిమాల గురించి పెద్దగా తెలియదని చెప్పింది. సౌత్ సినిమా గురించి అస్సలు తెలియదని వెల్లడించింది. కాలేజ్ లో చదువుకుంటూ మోడలింగ్ చేస్తున్నప్పుడు తన ఫొటోలు చూసి కన్నడ సినీ పరిశ్రమ నుంచి తొలి అవకాశం వచ్చిందని రకుల్ తెలిపింది. దక్షిణాది చిత్రాల గురించి తనకు ఏమీ తెలియకపోవడంతో చాలా ఆలోచించానని... వాళ్లు తన తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో 'గిల్లి' సినిమాలో నటించానని వెల్లడించింది. తన తొలి సినిమాతోనే యాక్టింగ్ అంటే తనకు ఎంతో నచ్చేసిందని... చదువు పూర్తి చేసి సినిమాల్లో కొనసాగాలని డిసైడ్ అయ్యానని తెలిపింది. తొలి సినిమా విడుదల తర్వాత దర్శకుడు పూరి జగన్నాథ్ నుంచి తనకు ఫోన్ వచ్చిందని... ఆయన తనను 70 రోజుల డేట్స్ అడిగారని... తాను నో చెప్పానని వెల్లడించింది. సినిమాలపై అవగాహన లేక చాలా చిత్రాలను వదులుకున్నానని తెలిపింది. తన అభిప్రాయాలు, జాకీ అభిప్రాయాలు కలిశాయని... దీంతో ఇద్దరం ఒక్కటయ్యామని... ఆ తర్వాత పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నామని చెప్పింది.



# అట్లీతో అల్లుఅర్జున్ సినిమా?



అట్లీతో ఇప్పట్లో మూవీ చేయడం లేదని స్పష్టం చేశారు. అది భారీ బడ్జెట్ సినిమా అని అందుకే ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని చెప్పారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా అట్లీతో సినిమా ఉంటుందని అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రకటనతో బన్నీ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్ తో ప్రస్తుతం సినిమా లేనందున అట్లీ అల్లు అర్జున్ కాంబోలో సినిమా సెట్స్ పైకి వెళ్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి బన్నీ పుష్ప తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాల్సి ఉంది. అయితే అది భారీ బడ్జెట్ మైథలాజికల్ మూవీ కావడంతో మూవీ పట్టాలెక్కేందుకు ఇంకా టైం పట్టే ఛాన్సుంది. ఈ గ్యాప్‌లో అట్లీతో మూవీ చేయాలని అల్లు అర్జున్ భావిస్తున్నట్లు సమాచారం. అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాకు ఇప్పటికే కథ ఓకే అయిందని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉగాది రోజున దీనికి సంబంధించి క్లారిటీ వచ్చే ఛాన్సుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే పాన్ ఇండియా రేంజ్ లో మరో హిట్ పక్కా అని బన్నీ ఫ్యాన్స్ అంటున్నారు.